సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం
2-1-2018



జనన ధ్రువీకరణ పత్రం తీసుకునేందుకు వెళ్లేందుకు వార్డులో సిద్ధంగా ఉన్న బాలింతలు

ప్రసవం ఒకచోట.. పత్రం మరోచోట

■ బిడ్డల జనన ధ్రువీకరణ పత్రంకోసం బాలింతల అవస్థలు

■ నెల్లూరు జీజీహెచ్‌లో నెలకొన్న దుస్థితి

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించే వారికి అప్పటికప్పుడే తమ బిడ్డకు ప్రభుత్వం మొదటి గుర్తింపు ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రం పొందే అవకాశం కల్పించింది. అందుకు విరుద్ధంగా నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని ప్రసూతి విభాగంలో నెలకొంది. ఇక్కడి ఆస్పత్రిలో ప్రసవించే వారు తమ బిడ్డలకు సంబంధించి జనన ధ్రువీకరణ పత్రం పొందాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. ప్రసవించేది ఒక చోట అయితే బిడ్డకు జనన పత్రం పొందేందుకు మరోచోటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నెల్లూరు(బారకాసు): నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి(జీజీహెచ్)లోని ప్రసూతి విభాగంలో రోజుకు సుమారు 10 నుంచి 15 మంది గర్భిణులు ప్రసవిస్తుంటారు. నెలకు సుమారు 300 నుంచి 450 మంది ప్రసవిస్తుంటారు. వీరంతా తమ పుట్టిన బిడ్డకు ప్రభుత్వం ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రం పొందాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలకు సంబంధించిన గర్భిణులు ప్రసవం కోసం నెల్లూరు జీజీహెచ్‌లో

- మిగతా 2లో..

కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలో పునాదులకే పరిమితమైన ఇళ్లు



పక్కా.. కలే

పేదలకు గూడు కల్పించే భాగంలో ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ హౌసింగ్, హౌస్‌ఫర్ ఆల్ పథకాలు లక్ష్యాలకు దూరంగా ఉన్నాయి. మూడేళ్లుగా గృహనిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఇప్పటికీ ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరంలోనైనా సొంతింటి కల నెరవేరేనా అని గూడు లేని బడుగు జీవులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

■ నత్తనడకన పక్కాగృహాలు

■ లక్ష్యాలకు దూరంగా నిర్మాణ పనులు

మూడేళ్లలో జిల్లాకు కేటాయించిన ఇళ్లు	47,442
మంజూరైన ఇళ్లు	38,216
పూర్తి చేసిన గృహాలు	1,576

నెల్లూరు(అర్బన్):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మంజూరు చేసిన పక్కా గృహ నిర్మాణ పనులు జిల్లాలో ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అనే చందంగా మారాయి. లబ్ధిదారుల ఎంపికలో జన్మభూమి కమిటీలకు పెత్తనం ఇవ్వడంతో రాజకీయం చోటుచేసుకుంది. అధికార పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా పలు గ్రామాల్లో కొంత మంది ఏఈలు క్షేత్రస్థాయిలో లంచాలు తీసుకుని పాత ఇళ్లకు కూడా బిల్లులు పెట్టారనే ఆరోపణలున్నాయి. జిల్లాకు కేటాయించిన ఇళ్లకు, మంజూరు చేసిన గృహాలకు పొంతన కుదరడం లేదు. మరో వైపు ఎన్టీఆర్ హౌసింగ్‌కు బిల్లులు మంజూరు సకాలంలో కాకపోవడంతో కూడా ఇళ్ల నిర్మాణాలు వేగవంతానికి నోచుకోలేదు.

పూర్తయిన ఇళ్లు 1,576

జిల్లాకు 47,442 ఇళ్లు కేటాయించారు. వీటిలో మంజూరైనవి 38,216 గృహాలు కాగా నిర్మాణం పూర్తయినవి 1,576 మాత్రమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక రెండేళ్లు వరకు ఒక్క ఇంటిని కూడా పేదలకు మంజూరు చేయలేదు. 2016–17 నుంచి జిల్లాకు ప్రతి సంవత్సరం ఇళ్లను కేటాయిస్తున్నారు. వాటిని

- మిగతా 2లో..

'ముద్ర' మోసగాడి అరెస్ట్

■ బ్యాంక్ మేనేజర్‌తో కుమ్మక్కు

■ రూ.50 లక్షలు స్వాహా చేసిన ఆవుల వెంకటేశ్వర్లు

■ సీఐ వెంకటేశ్వర్లురెడ్డి వెల్లడి

3 లో

6న సీఎం జిల్లాకు రాక

నెల్లూరు(పొగతోట): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 6వ తేదీన జిల్లాకు రానున్నారు. 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమాలు ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు

- మిగతా 2లో..

జిల్లాలో మందుబాబులు ఫుల్‌గా తాగేశారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ఏరులై పారింది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఏడాదికి స్వాగతం చెబుతూ నిర్వహించిన వేడుకల్లో మద్యం కీలక పాత్ర పోషించింది. దీంతో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. గత ఏడాది మద్యం విక్రయాలతో పోలిస్తే రూ.2.5 కోట్లు అదనంగా మద్యం విక్రయాలు నిర్వహించటం విశేషం. మొత్తం మీద 2017 డిసెంబర్ 31వ తేదీన ఒక్కరోజే జిల్లాలో రూ.7.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.



న్యూ ఇయర్ జోష్

■ రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు

■ ఒక్కరోజే రూ.7.5 కోట్ల మద్యం విక్రయం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: మందుబాబుల జోష్‌తో ఈ ఏడాది జిల్లా ఎక్సైజ్ శాఖకు గత సంవత్సరం కంటే ఆదాయం కొంత పెరిగింది. వాస్తవానికి నవంబర్, డిసెంబర్ నెలలను ఎక్సైజ్ శాఖ డ్రై నెలలుగా పరిగణిస్తోంది. ఈ క్రమంలో ఈ రెండు నెలల్లో విక్రయాలు కొంత తగ్గుతాయి. అయితే 2017 డిసెంబర్ 31తో కొంత విక్రయాలు అధికంగా ఉంటాయి. జిల్లాలో 349 వైన్ షాపులు, 44 బార్లు ఉన్నాయి. వీటి ద్వారా నెలకు సగటున జిల్లాలో రూ.95 కోట్ల నుంచి రూ.105 కోట్ల వరకు మద్యం విక్రయాలు

- మిగతా 2లో..

న్యూ ఇయర్ జోష్

మొదటి పేజీ తరువాయి



జరుగుతుంటాయి. ముఖ్యంగా ప్రతి వైన్ షాపునకు అనుసంధానంగా బెల్ట్ షాపులు ఉండటంతో మద్యం అన్ని ప్రాంతాల్లో లభించే పరిస్థితి. ఈక్రమంలో మద్యం వ్యాపారులు కూడా ఇయర్ ఎండ్ సేల్స్‌పైనే ఎక్కువ దృష్టి సారించారు. ప్రధానంగా 25వ తేదీ కల్లా ఎక్కువ మద్యం షాపుల్లో న్విలలు చేరాయి. దీంతో రోజూ సగటున రూ.2 లక్షలు విక్రయించే షాపు ఈసారి చివరి రెండు రోజులు రూ.4 లక్షలు వరకు విక్రయించిన పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. జిల్లాలో 2016 సంవత్సరం డిసెంబర్‌లో మొత్తం 2,27,593 కేసుల మద్యం, 65,700 కేసుల బీర్లు అమ్మకాలు జరిగాయి. దీంతో డిసెంబర్ 30, 31 తేదీల్లో సగటున రూ.10 కోట్ల మద్యం విక్రయాలు 2016లో జరిగాయి. 2017 సంవత్సరంలో విక్రయాలు మరింత పెరిగాయి. డిసెంబర్ 30వ తేదీన రూ.7.3 కోట్లు , 31న రూ.7.5 కోట్ల విక్రయాలు జరిగాయి. 2016 సంవత్సరం డిసెంబర్ విక్రయాలతో పోలిస్తే మొత్తం మీద 2017 డిసెంబర్‌లో సగటున 20 శాతం అధికంగా ఉంది. బీరు విక్రయాలు 2016తో పోలిస్తే 55 శాతం పెరిగాయి. అయితే వ్యాపారుల వాదన మరోలా ఉంది. డిపోల్లో భారీగా కొనుగోలు చేసి షాపుల్లో మద్యం నిల్వలు ఉంచామని, భారీగా జరగాల్సిన విక్రయాలు పోలీస్ ఆంక్షలతో ఆశించిన దాని కంటే కొంత తగ్గినట్లు చెబుతున్నారు.

ముత్యాల చీరలో అమ్మవారి దర్శనం


ముత్యాల చీరలో దర్శనమిస్తున్న ముత్యాలమ్మ

చిల్లకూరు: భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లే అమ్మలగన్న అమ్మ ముత్యాలమ్మ కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులకు ముత్యాల చీరలో దర్శనమిచ్చారు. తీర ప్రాంతంలోని తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి కొత్త సంవత్సరం సందర్భంగా పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. దేవాదాయశాఖ ఆలయంలో ఆంగ్ల సంవత్సరం వేడుకలను ఆచరించక పోయినప్పటికీ భక్తుల దాతృత్వంతో అమ్మవారికి పూలంగి సేవను నిర్వహించారు. చుట్ట పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఏడాదిలో రెండు మూడు పర్యాయాలు మాత్రమే అమ్మవారికి ముత్యాల చీరను అలంకరిస్తారు. అలాంటిది కొత్త సంవత్సరం రోజున ముత్యాల చీరలో అమ్మవారు దర్శనం కలగడంతో భక్తులు ఆనంద పరవశులయ్యారు.

హుండీ చోరీ యత్నంపై ఫిర్యాదు

ముత్యాలమ్మ ఆలయంలోని రావి చెట్టు వద్ద ఉన్న హుండీ గొళ్లెంను శనివారం తొలగించి ఉండటంతో ఆదివారం సీసీ కెమరాల పుటేజిని పరిశీలించారు. ఎక్కడా కెమరాలో ఆ విషయం నిక్షిప్తం కాక పోవడంతో ముందస్తు జాగ్రత్తలో భాగంగా చోరీ యత్నంపై ఈఓ జనార్దన్ రెడ్డి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

6న సీఎం జిల్లాకు రాక

మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం జిల్లాకు వస్తున్నారు. సర్వేపల్లి, నెల్లూరు, కోవూరు, ఉదయగిరిలో ఏదో ఒక నియోజకవర్గంలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్లో సీఎం పాల్గొనే అవకాశం ఉంది. సీఎం రాకకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయనుంది. ప్రభుత్వ స్థలాల్లో అనేక మంది నివాసగృహాలు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారికి నివాసస్థలాలు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో సుమారు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వారిలో రెండు వేల మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నివాసస్థలాలు క్రమబద్ధీకరించిన లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చే అవకాశం ఉంది.

పక్కా..కలే

మొదటి పేజీ తరువాయి

సకాలంలో మంజూరు చేయడం, పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

మంజూరైన ఇళ్లు సంవత్సరాల వారీగా..

సం	కేటాయింపు మంజూరు	మొదలు కానివి	రూఫ్‌లెవల్	(పూర్తి)
ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ కింద				
2016–17	11,228	11,228	0	514
2017–18	12,131	11,953	625	536
2018–19	10,750	8,987	762	290
ఎన్టీఆర్ గ్రామీణ కింద (కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ఇలా రాష్ట్ర ప్రభుత్వం మార్చేసింది)				
2016–17	3225	3225	293	158
2017–18	1130	1130	0	0
ఎన్టీఆర్ అర్బన్‌హౌసింగ్ (కేంద్ర ప్రభుత్వ హౌస్‌ఫర్‌ఆల్ పథకం) కింద ఇలా				
2016–17	1693	1693	–	78
2017–18	7285	0	0	0

వివిధ దశల్లో నిర్మాణ పనులు

పై లెక్కలు పరిశీలిస్తే జిల్లాలో ఏ స్థాయిలో ఇళ్లు పూర్తవుతున్నాయో అర్థమవుతోంది. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో హౌస్‌ఫర్ ఆల్ పథకం కింద(ఎన్టీఆర్ అర్బన్‌హౌసింగ్) ఒక ఇంటికి రూ.2.50లక్షలు సబ్సిడీ ఇస్తుంది. లబ్ధిదారుని వాటా రూ.25 వేలు, బ్యాంక్ రుణం రూ.75 వేలు మొత్తం రూ.3.50 లక్షలతో ఇంటి నిర్మాణం జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం పైసా కూడా ఇవ్వదు. ఈ క్రమంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో మంజూరు చేయడం, నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడంలో లక్ష్యసాధనలో వెనకబాటు తనం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.



హౌసింగ్ కార్యాలయం

నిధుల మంజూరులో జాప్యం

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే ఎన్టీఆర్ హౌసింగ్‌కు ప్రభుత్వం రూ.1.50లక్షలు కేటాయిస్తోంది. ఇందులో కూడా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కింద రూ.55 వేలు చెల్లిస్తుంది. ఈ నిధులు కూడా సకాలంలో రాకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు జాప్యం జరుగుతున్నాయి. దగదర్తి, ఉప్పలపాడు లాంటి గ్రామాల్లో అధికారులు పాత ఇళ్లకు బిల్లులు పెట్టడం తదితర కారణాలతో ఇళ్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయి. ఇకనైనా సొంతింటి కల నెరవేర్చేందుకు అధికారులు, పాలకులు కృషి చేయాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు.

ఇళ్ల నిర్మాణంలో జిల్లాకు మొదటి స్థానం

ఇళ్లను నిర్మించడంలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంది. మంజూరు చేసిన ఇళ్లు అన్నీ పూర్తయ్యే క్రమంలోనే ఉన్నాయి. సంక్రాంతి నాటికి సగానికి పైగా పూర్తవుతాయి. మార్చి నెలాఖరకు అన్నింటినీ పూర్తి చేస్తాం

–ఎస్.రామచంద్రారెడ్డి, హౌసింగ్ పీడీ

ప్రసవం ఒకచోట.. పత్రం మరోచోట

మొదటి పేజీ తరువాయి

చేరుతుంటారు. ప్రసవ సమయానికి బిడ్డకు జన్మనిస్తారు. పుట్టిన బిడ్డలకు ప్రభుత్వం ఇచ్చే జనన ధ్రువీకరణ ప్రతం కోసం బిడ్డను తమ ఒడిలో పెట్టుకుని అక్కడి ఆస్పత్రి ప్రాంగణంలో సుమారు కిలోమీటర్ దూరంలో మరోచోట ఏర్పాటు చేసిన సదరు విభాగానికి నడచి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే పచ్చి బాలింతలుగా ఉన్న కొందరు కళ్లు తిరిగి కిందపడిపోతున్నారు. ఇది గమనించిన సిబ్బంది వారిని తిరిగి ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించడం సంఘటనలు అనేకం. ఇదిఇలా ఉంటే మరొక ఇబ్బంది ఏమిటంటే ఒక్క రోజులోనే ఇవ్వాల్సిన ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత సిబ్బంది ఏదో ఒక కారణం చెప్పి మరో వారం తరువాత రండి అంటూ తిరిగి పంపిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ బిడ్డ జనన ధ్రువీకరణ పత్రం కోసం వారం తరువాత రమ్మంటున్నారంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


జనన ధ్రువీకరణ పత్రం తీసుకునేందుకు పురిటి బిడ్డను తీసుకెళ్తున్న ఓ మహిళ

అందుబాటులో లేని జారీ విభాగం

జీజీహెచ్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో ఉన్న ప్రసూతి విభాగంలో ప్రసవించిన తల్లులు తమ బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రాన్ని సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో పొందేవారు. అలాంటిది వైద్యాధికారుల అనాలోచిత నిర్ణయంతో ఆ విభాగాన్ని జీజీహెచ్ ప్రాంగణంలోనే మరో చోట నిర్మించిన ఆస్పత్రి పరిపాలన కార్యాలయంలో ఒక మూలన ఏర్పాటు చేశారు. ఈ విషయం ఇక్కడి ప్రసవించిన బాలింతలకు చాలామందికి తెలియదు. ఈ విభాగం ఎక్కడ ఉందనేది జీజీహెచ్ ప్రాంగణంలో ఎక్కడా సూచిక బోర్డులు కూడా లేవు. దీంతో ఆ విభాగం ఎక్కడ ఉందని సదరు బాలింతలు ప్రాంగణమంతా తిరగాల్సి వస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రసవించిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రసూతి విభాగంలోనే జనన ధ్రువీకరణ పత్రం అందించేలా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

తగు చర్యలు తీసుకుంటాం

ప్రసవించిన వారి బిడ్డలకు ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రాన్ని డిశ్చార్జ్ అయ్యేటప్పుడే ఇవ్వాలి. ఆలస్యంగా ఎందుకు ఇస్తున్నారో పరిశీలిస్తాం. అలాగే బాలింతలకు ఇబ్బందులు లేకుండా ప్రసూతి విభాగంలోనే జనన ధ్రువీకరణ పత్రం పొందే అవకాశం కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

–డాక్టర్ వి.కళారాణి, అడ్మినిస్ట్రేటర్, జీజీహెచ్

వరసిద్ధునికి కిలో వెండి విరాళం


వెండిపళ్లెం విరాళంగా అందజేస్తున్న నెల్లూరు వాసి

కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామికి సోమవారం నెల్లూరుకు చెందిన రామకృష్ణ కిలో బరువున్న వెండి పళ్లెంను దేవస్థాన ఈఓ పి.పూర్ణచంద్రరావుకు అందజేశారు. అనంతరం విరాళ దాతకు ఆలయ మర్యాదలతో అధికారులు స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీస్సుల నడుమ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గృహ నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


హౌసింగ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారులు

నెల్లూరు(పొగతోట): జన్మభూమికి సంబంధించిన గృహనిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్‌ను సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో హాలులో జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు, జేసీ ఇంతియాజ్, జేసీ–2 వెంకటసుబ్బారెడ్డి, హౌసింగ్ పీడీ ఆవిష్కరించారు.సోమవారం విజయవాడ నుంచి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు, జాయింట్ కలెక్టర్ ఏ. మహమ్మద్‌ఇంతియాజ్, జేసి–2 వెంకటసుబ్బారెడ్డి, సిపిఓ పిబికే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రంగనాథస్వామిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సతీమణి

నెల్లూరు(బృందావనం): ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సతీమణి ఉషారాణి వేదాయపాళెంలోని అయ్యప్పస్వామి ఆలయాన్ని, రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామిని సోమవారం దర్శించుకున్నారు. ఆయా ఆలయాలకు చెందిన నిర్వాహకులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పసేవా సమాజం అధ్యక్ష, కార్యదర్శులు పీటీ రంగరాజన్, జి.శేషగిరిరావు, సభ్యులు స్వాగతం పలికారు. రంగనాయకులపేటలో రంగనాథస్వామి ఆలయంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు.


రంగనాథస్వామి ఆలయంలో ఉషారాణికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

ముద్ర మోసగాడి అరెస్ట్

- 100 మంది పేరిట రూ.50 లక్షలు స్వాహా
- బ్యాంక్ మేనేజర్ సాయిప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మునీర్, శంకరరావుతో కుమ్మక్కు
- ముగ్గురు కొటేషన్‌దారుల ఖాతాల్లో నుంచి నగదు తీసుకున్న వైనం
- సీఐ ఐ.వెంకటేశ్వర్లురెడ్డి వెల్లడి


విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: బ్యాంక్ ద్వారా ముద్రా రుణాలిప్పిస్తానని ఆధార్‌కార్డులు, ఫొటోలు తీసుకున్నాడు. బ్యాంక్ మేనేజర్, సహాయ మేనేజర్లు, కొటేషన్‌దారులతో కుమ్మక్కయ్యాడు. ముద్ర రుణాల పేరిట 100 మంది నుంచి రూ.50 లక్షలు స్వాహా చేశాడు. ఇంటి పేరిట మరో రూ.30 లక్షలు తీసుకుని బ్యాంక్‌ను మోసగించిన మోసగాడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌చార్జి సీఐ ఐ. వెంకటేశ్వర్లు రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌కు చెందిన ఆవుల వెంకటేశ్వర్లు అలియాస్ జాన్ వెస్లీ బ్యాంక్ మధ్యవర్తిగా వ్యవహరించేవాడు. ఈ క్రమంలో ముద్ర రుణాలిప్పిస్తానని బుచ్చిరెడ్డిపాళెం, సంగం మండలాల్లో దాదాపు వంద మంది నుంచి ఆధార్‌కార్డులు, ఫొటోలు తీసుకున్నాడు. నెల్లూరు ఆదిత్యనగర్లోని సిండికేట్ బ్యాంక్ మేనేజర్ సాయిప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మునీర్, శంకరరావుతో కుమ్మక్కయ్యాడు. ముగ్గురు కొటేషన్‌దారుల సహకారం తీసుకున్నాడు. ఆధార్‌కార్డుల్లో ఉన్న బుచ్చిరెడ్డిపాళెం, సం గం మండలాల చిరునామాలను మార్చి నెల్లూరు హరనాథపురం చిరుమాలను సృష్టించాడు. బ్యాంక్‌లో ఖాతాలను సైతం లబ్ధిదారుల సంతకాలను ఫో ర్జరీ చేసి, ఖాతాలను తెరిచాడు. ఖాతాల ద్వారా ము ద్ర రుణాలకు దరఖాస్తు చేశాడు. మూడు దుకాణాల యజమానుల సహకారంతో కొటేషన్లు తీసుకుని బ్యాంక్‌కు అందజేశాడు. దీంతో బ్యాంక్ అధికారులు కొటేషన్‌దారుల దుకాణాల ఖాతాల్లోకి రూ. 50 లక్షల నగదును బదిలీ చేశారు. ఇందు కోసం ఆవుల వెంకటేశ్వర్లు సిండికేట్ బ్యాంక్ మేనేజర్, సహాయక మేనేజర్లు, ముగ్గురు కొటేషన్‌దారులకు రూ.10 లక్షలు లంచం ఇచ్చాడు. మిగతా రూ.40లక్షలను స్వాహా చేశాడు.

ఇంటి పేరిట మరో రూ.30 లక్షలు

నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని ఆవుల వెంకటేశ్వర్లు నెల్లూరులో తనఖా పెట్టి రూ.15 లక్షలు అప్పుగా తీసుకున్నాడు, వడ్డీతో కలిపి రూ.25 లక్షలు కావడంతో భయపడ్డాడు. ముద్ర రుణాల పేరిట స్వాహా చేసిన మొత్తంలో కొంత వెచ్చించి నిర్మాణంలో ఇంటిని పూర్తి చేశాడు. మళ్లీ బ్యాంక్ అధికారుల సహకారంతో ఇంటి పేరిట రూ.30 లక్షలు రుణం తీసుకున్నాడు. ఇందులో కూడా బ్యాంక్‌ను మోసగించినట్లు సీఐ వివరించారు. ముద్ర రుణాల బాధితుడు పేటేటి హరిబాబు ఇచ్చిన సమాచారంతో పరారీలో ఉన్న ఆవుల వెంకటేశ్వర్లుపై నిఘా ఉంచామన్నారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆదేశాల మేరకు ఓఎస్డీ విఠలేశ్వర్, నెల్లూరు రూరల్ డీఎస్పీ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చెన్నై నుంచి నెల్లూరుకు టయోటా కారులో వస్తున్న నిందితుడు ఆవుల వెంకటేశ్వర్లును వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద అరెస్ట్ చేశామన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా ముద్ర రుణాల స్వాహా వివరాలను వివరించాడన్నారు. ఈ మేరకు వాహనాన్ని, ఆధార్‌కార్డుల మార్ఫింగ్‌కు ఉపయోగించిన ప్రింటర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆవుల వెంకటేశ్వర్లు బారిన పడిన బాధితులు ఎవరైనా ఉంటే తనను సంప్రదించాలని సీఐ కోరారు. ఈ సమావేశంలో బుచ్చిరెడ్డిపాళెం, సంగం ఎస్సైలు పి. నాగశివారెడ్డి, జి. వేణు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఒకరి మృతి


అమర్‌నాథ్ మృతదేహం

నెల్లూరు (మినీబైపాస్): నూతన సంవత్సర సంబరాల్లో అపశృతి జరిగింది. ఈ ఘటన స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఫ్లైఓవర్ వంతెన వద్ద ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. పట్టణంలోని తిరువీధికి చెందిన అమర్‌నాథ్(23), పొలగల శ్రీనివాసులు బిర్యాని కోసం విజయమహల్ గేటు సెంటరు కు బైక్‌పై వచ్చారు. అమర్‌నాథ్ వేగంగా బైక్ నడుపుతుండటంతో అదుపు తప్పి ఫ్లెఓవర్ బ్రిడ్జిని దిగువ భాగాన ఢీకొన్నాడు. దీంతో అమర్‌నాథ్ తలకు, ఛాతీకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతన్ని హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు నార్త్ ట్రాఫిక్ ఎస్సై మాలకొండయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో పాతనేరస్తుడు..



నెల్లూరు(క్రైమ్): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొం దు తూ పాత నేరస్తుడు మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు.. కటారిపాళెంకు చెందిన ఆర్.శ్రీనివాసులు అలియాస్ శ్రీను (25)కు చిన్న తనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు. శ్రీను ఉడ్ పాలీష్ పనులకు వెళ్లేవాడు. ఈ క్రమంలో వ్యసనాలకు బానిసై చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. నడవలేని పరిస్థితుల్లో మంచానికే పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బంధువులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు మూడో నగర పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై ఎస్. వెంకటేశ్వరరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): ఓ మహిళపై ఇద్దరు దాడిచేసి కులంపేరుతో దూషించిన ఘటనపై ఐదోనగర పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరురూరల్ మండలం కల్లూరుపల్లి ఇందిరమ్మ కాలనీలో పరుశురాం పోలయ్య, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు, కోడలు నగరానికి చెందిన మహేంద్ర వద్ద బేల్దారి పనులు చేస్తున్నారు. ఆదివారం వారు పనికి వెళ్లారు. కుమారుడు పనినుంచి ముందుగా ఇంటికి వచ్చేయగా కోడలు ఇంటికి రాలేదు. దీంతో రాజ్యలక్ష్మి బేల్దారి మేస్త్రి మహేంద్రను కోడలు గురించి ఆరా తీయగా అందరితో పాటు వెళ్లిపోయిందని చెప్పాడు. ఈక్రమంలో వారి మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో మహేంద్ర అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో రాజ్యలక్ష్మి ఆటోలో నగరంలో నుంచి ఇంటికి వెళ్తుండగా కొండాయపాళెం సమీపంలో అడ్డగించాడు. మహేంద్ర తన సహచరుడు కొండ ప్రసాద్‌తో కలిసి ఆమెపై దాడి చేసి గాయపరచడంతో పాటు కులంపేరుతో దూషించారు. గాయపడిన ఆమె ప్రభుత్వాస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరింది. సోమవారం బాధితురాలు ఐదోనగర పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై టి.వెంకటరమణ నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసుతోపాటు దాడికేసు నమోదు చేశారు.

అపరిచితుడి హల్‌చల్

■ స్థానికుల దేహశుద్ధి

నెల్లూరు(వేదాయపాళెం): మండలంలోని కల్లూరిపల్లి హౌసింగ్ బోర్డులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని ఓ అపరిచితుడు నగ్నంగా హల్‌చల్ చేయడంతో స్థానిక మహిళలు భయాందోళనకు గురయ్యారు. నగ్నంగా పలువురు ఇళ్లలోకి ప్రవేశించి వికృత చేష్టలు చేయడంతో మహిళలు భీతిల్లి ఇళ్లల్లోంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు పెద్దఎత్తున గుమికూడి అతన్ని పట్టుకుని చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం నెల్లూరురూరల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. అతడి వివరాలు తెలియరాలేదు. మతిస్థిమితం లేని వ్యక్తిగా పోలీసులు నిర్ధారించుకుని వదిలి పెట్టారు.

బైక్ ఢీకొని బాలుడి దుర్మరణం

కావలిరూరల్: బైక్ ఢీకొని ఓ బాలుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన తుమ్మలపెంట రోడ్డులో గ్యాస్ గోడౌన్ సమీపంలో జరిగింది. కావలి ఒకటో పట్టణ ఏఎస్సై బి.మధుసూదన్‌రావు సమాచారం మేరకు.. పట్టణంలోని విష్ణాలయం వీధికి చెందిన మంచాల ప్రవీణ్‌కుమార్(16) తన స్నేహితులు షేక్ సుల్తాన్‌బాషా, కళ్యాణ్, అమర్, జాన్, వంశీతో కలిసి సోమవారం తెల్లవారుజామున కొనదిన్నె గిరిజనకాలనీలోని స్నేహితుడు సాయికృష్ణ ఇంటికి వెళ్లి తిరిగి సైకిల్‌పై వస్తున్నారు. భారత్ గ్యాస్ గోడౌన్ సమీపంలోకి వచ్చే సరికి వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొంది. దీంతో బైక్‌పైనున్న కె.కౌషిక్, సైకిల్‌పై వెళ్తున్న వంశీ, ప్రవీణ్ గాయపడ్డారు. స్థానికులు గమనించి ఆటోలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. కౌషిక్, ప్రవీణ్ తీవ్రంగా గాయపడటంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. ప్రవీణ్ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో బేల్దారి కార్మికుడి మృతి


షేక్ హజరత్ (ఫైల్)


హజరత్ మృతదేహం వద్ద వివరాలు నమోదు చేస్తున్న బీమామిత్ర

జలదంకి: బేల్దారి పనుల కోసం వలస వెళ్లిన కార్మికుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటన చెన్నైలో సోమవారం జరిగింది. మండలంలోని బీకే అగ్రహారం ముస్లిం కాలనీకి చెందిన షేక్ హజరత్ (42) చెన్నైలో కొలత్తూర్ కుమరానగర్‌కు వెళ్లి అక్కడ పనులు చేస్తున్నాడు. సోమవారం పనులు చేస్తుండగా బిల్డింగ్ పక్కనే ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్వగ్రామం బీకే అగ్రహారం గ్రామానికి తరలించారు. హజరత్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అతనికి భార్య కరీమా, కుమారుడు అబ్దుల్లా, కుమార్తె ఆయేషా ఉన్నారు. బీమామిత్ర చంద్రన్న బీమా కింద తక్షణ సాయంగా రూ.5 వేలు హజరత్ కుటుంబ సభ్యులకు అందించారు.

అనుమానాస్పద స్థితిలో డ్రైవర్ మృతి

నెల్లూరు(క్రైమ్): ప్రియురాలి ఇంట్లో ఓ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున రెండోనగర పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీకాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. కోడూరుపాడుకు చెందిన ఇ.వెంకటేశ్వర్లు (24), జ్యోతి దంపతులు. వారికి ఇద్దరు పిల్లలు. వెంకటేశ్వర్లు ఉపాధి నిమిత్తం కొంతకాలం కిందట రాజీవ్‌గాంధీకాలనీకి వచ్చారు. అక్కడ నివాసముంటూ టాటాఏసీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు అదే ప్రాంతానికి చెందిన పార్వతి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ సన్నిహితంగా ఉండసాగారు. ఈ విషయమై దంపతుల నడు మ విబేధాలు పొడచూపాయి. తరచూ ఘర్షణ పడేవారు. ఈ నేపథ్యంలో మూడు నెలల కిందట వెంకటేశ్వర్లు తన కుటుంబంతో కలిసి కోడూరుపాడుకు వెళ్లిపోయాడు. రోజు రాజీవ్ గాంధీ కాలనీకి వచ్చి పార్వతిని కలిసి వెళ్లేవాడు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి ప్రియురాలి వద్దకు వచ్చారు. అక్కడ మద్యం తాగాడు. అనంతరం అందరూ కలిసి డ్యాన్స్‌లు వేశారు. ఈ క్రమంలో పార్వతి మరొకరితో డ్యాన్స్ వేయడాన్ని వెంకటేశ్వర్లు జీర్ణించుకోలేకపోయాడు. దీంతో పార్వతిని మందలించాడు. అయితే పార్వతి తన ఇష్టమని తాను ఎవరితో డ్యాన్సులు వేస్తే నీకేంటని నిలదీసింది. ఇకపై తనను కలిసేందుకు రావొద్దని చెప్పింది. అనంతరం ఏం జరిగిందో ఏమో తెలియదు కాని సోమవారం తెల్లవారు జామున వెంకటేశ్వర్లు తన ప్రియురాలి ఇంట్లో అనుమానాస్పద (ఉరేసుకుని) స్థితిలో మృతి చెందాడు. ఈ విషయంపై స్థానికుల రెండో నగర పోలీసులకు సమాచారం అందించారు. రెండో నగర ఇన్‌స్పెక్టర్ వెంకటరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న భార్య జ్యోతి ఘటనా స్థలానికి చేరుకుని గుండెలవిసేలా రోదించింది. తన భర్త ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని వాపోయింది. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. మృతదేహానికి జీజీహెచ్ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఎస్ఎస్ఏ ఎస్ఓ రమేష్‌కు అవార్డు

నెల్లూరు (టౌన్): సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్‌లో ఎస్ఓగా పనిచేస్తున్న పీవీ రమేష్ ఎక్స్‌లెన్స్ ఇన్ మ్యాథమేటిక్స్ అవార్డు పొందడం అభినందనీయమని ఎస్ఎస్ఏ పీఓ ఈ విశ్వనాథ్ కొనియాడారు. సోమవారం సర్వశిక్ష అభియాన్ కార్యాలయంలో రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ మార్గదర్శి పుస్తక రచయితగా గణితానికి చేసిన సేవలకు గుర్తుగా అవార్డు లభించిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి సర్వశిక్ష అభియాన్‌కు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కస్తూర్బా విద్యాలయాల్లోని విద్యార్థులు మ్యాథ్స్ ఒలంపియాడ్, ఎన్‌టీఎస్ఈలో సేవలు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎంఏ అబ్దుల్‌హమీద్, సీఎంఓ శ్రీనివాసులు, ఏఎల్ఎస్ సుభాని, అసిస్టెంట్ సెక్టోరల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రేపు జిల్లాకు ఏపీ ఎస్పీఎఫ్ సైకిల్ ర్యాలీ రాక

నెల్లూరు(క్రైమ్): ఏపీ ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్) డీఎస్పీ బీవైఎం రెడ్డినాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ బుధవారం జిల్లాకు రానుంది. వ్యక్తిగత ఆరోగ్యపరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు గత నెల 27న శ్రీకాకుళంలో ప్రారంభించిన ర్యాలీ ఈ నెల 7న అనంతపురంలో ముగియనుంది. జిల్లా యూనిట్‌కు చెందిన 60 మంది సిబ్బంది జిల్లాలో అల్లూరు రోడ్డు నుంచి నాయుడుపేట వరకు జరిగే ర్యాలీకి ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఏపీఎస్ఈబీ డైరీ ఆవిష్కరణ

నెల్లూరు(వీఆర్సీ సెంటర్): నగరంలోని డీఆర్ ఉత్తమ హోటల్‌లో ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు మాట్లాడుతూ బోర్డులోని ఇంజినీర్లకు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థలోని పలు విభాగాలను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని కోరారు. ఏఈ స్థాయి అధికారుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. విద్యుత్తు సంస్థలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి, జెన్‌కో సీఈ బాలాజీ, ట్రాన్స్‌కో సీఈ శేషారెడ్డి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీమన్నారాయణ, కోశాధికారి ప్రసాద్‌రావు బ్రాంచి సెక్రటరీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సోమశిలలో 39.319 టీఎంసీలు

సోమశిల : సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 39.319 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 494 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. జలాశయం నుంచి డెల్టాకు 2300, ఉత్తర కాలువకు 450, దక్షిణ కాలువకు 450 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నారు. జలాశయంలో 93.753 మీటర్ల నీటి మట్టం ఉంది. సగటున 112 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథావుతోంది.

కండలేరులో 17.212 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 17.212 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సాగు, తాగునీటికి సత్యసాయి గంగ కాలువ ద్వారా 2వేలు, పిన్నేరువాగుకు 150, మొదటి బ్రాంచ్ కాలువకు 50, లోలెవల్ స్లూయిస్‌కు 170, ఎడమ కాలువకు 180 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

నేటి నుంచి జన్మభూమి సంబరాలు

నెల్లూరు(పొగతోట): జిల్లాలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆర్ ముత్యాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమిలో భాగంగా నగరంలోని పాత జెడ్పీ సమావేశ మందిరంలో ప్రతిరోజు సమావేశంతో పాటు సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఏఆర్ ఆర్ఐ బాధ్యతల స్వీకరణ



ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్ఐ

నెల్లూరు(క్రైమ్): ఏఆర్ రిజర్వుడు ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ రమేష్‌కృష్ణన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రమేష్‌కృష్ణన్ 2009 ఆర్ఎస్సైగా ఉద్యోగంలో చేరారు. అనంతరం ఆయన నెల్లూరులో ట్రాఫిక్, స్పెషల్‌పార్టీ విభాగాల్లో పనిచేశారు. ఇటీవల ఆర్ఐగా పదోన్నతి పొందిన ఆయనను జిల్లాకు కేటాయించారు. సోమవారం ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, ఏఆర్ ఏఎస్పీ వీరభద్రుడు, డీఎస్పీ బీ చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఆర్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 32.4°/ కనిష్టం: 22.5°

నేడు
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది
తేలికపాటి గాలులు వీస్తాయి.
వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 23 డి.సె.

బుధవారం
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది
గాలులు వీస్తాయి. ఉదయం వాతావరణం,
రాత్రి ఆహ్లాదకరంగా ఉంటుంది
గరిష్టం 32 డి.సె. కనిష్టం 22 డి.సె.

గురువారం
తేలికపాటి గాలులు వీస్తాయి
ఆకాశం మేఘావృతమై ఉంటుంది
వాతావరణం పొడిగా ఉంటుంది
గరిష్టం 32 డి.సె. కనిష్టం 22 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ
అష్టదళపాదపద్మారాధన

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,807
సవర	రూ.22,456
వెండి కిలో	రూ.41,600
గ్రాము రిటైల్ ధర	రూ.41.60

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 98
లేయర్	₹ 56
బ్రాయిలర్ చికెన్	₹160
స్కిన్‌లెస్ చికెన్	₹ 188
లేయర్ చికెన్	₹ 95

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	400	700	100
గూడూరు	600-800	900-1800	300-600

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
31.8°/13.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్ ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



సాయిబాబాకు విశేష పూజలు



నెల్లూరు(బృందావనం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో సాయిబాబాకు ఉదయం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రి పల్లకీసేవ నిర్వహించా రు. మందిరం మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నెల్లూరు(బారకాసు): నగరంలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నివాసంలో భారతీయ జనతా యువమోర్చా నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదగనున్నదనే ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధయ్య, బీజేవైఎంనగర ఉపాధ్యక్షుడు కొప్పవరపు సుధాకర్‌రెడ్డి, నేతలు శ్రీనివాసులరెడ్డి , సాయిశ్రీనివాసులురెడ్డి, నగర కార్యదర్శి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

దాడిపై కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): ఓ వ్యక్తిపై ఇద్దరు దాడి చేసి గాయపరిచిన ఘటనపై ఐదోనగర పోలీసులు సోసోమవారం కేసు నమోదు చేశారు. వివరాలు..వెంగళరావునగర్ సీ బ్లాక్‌కు చెందిన జీ వాసు కుమార్తె సరోజనమ్మ డిసెంబర్ 31న రాత్రి తన ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా, అదే ప్రాంతానికి చెందిన మునిరాజా, అమర్, మునిస్వామి బైక్‌పై వస్తూ ఆమెను చూసి పెద్దగా అరుస్తూ వాహనాన్ని పైకి ఎక్కించబోయారు. గమనించిన సరోజన మ్మ పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పిం ది. దీంతో జరిగిన విషయాన్ని తండ్రికి తెలిపింది. దీంతో తండ్రి ఇలా ఎందుకు చేస్తున్నారని పశ్నించగా యువకులు దాడి చేసి గాయపరిచారు. గాయాలపాలైన ఆయన ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐదోనగర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్జీలను పరిష్కరిస్తేనే జన్మభూమికి సార్థకత



వృద్ధుడికి స్వీట్లు ఇస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): ప్రజల సమస్యలపై అందజేసిన అర్జీలను పరిష్కరిస్తేనే జన్మభూమి కార్యక్రమానికి సార్థకత ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాబాటలో భాగంగా 94వ రోజైన సోమవారం ఆయన కొండాయపాళెం దళితవాడలో పర్యటించారు. ఆదివారం రాత్రి కొండాయపాళెం దళితవాడలోని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు తాళ్లూరు సురేష్‌బాబు ఇంట్లో ఎమ్మెల్యే బస చేశారు. ఉదయం ఇంటింటికి స్వీట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులకు పలుమార్లు జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదని పలువురు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో పింఛన్లు, నివేశన స్థలాలు,రేషన్‌కార్డుల కోసం ప్రజలు వేలాదిగా దరఖాస్తు చేసుకుని ఉన్నారన్నారు. కానీ ఇంత వరకు మంజూరుకాలేదన్నారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తేనే జన్మభూమి కార్యక్రమానికి సార్ధకత ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు మాత్రం జన్మభూమిని పండగలా చేస్తామని, ప్రతి సమస్యను పరిష్కరిస్తామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు సురేష్‌బాబు, కట్టా వెంకటరమణయ్య, కావలి వెంకటేశ్వర్లు, చేజర్ల మహేష్, మాదా బాబు, ప్రసన్నకుమార్, కట్టా పోలయ్య, బండి నాగరాజు, పొన్నేరయ్య, వెంకయ్య, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కు పలువురి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే అనిల్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు, కార్యకర్తలు

నెల్లూరు(సెంట్రల్): నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ పీ రూప్‌కుమార్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు గజమాలతో సత్కరించారు. పార్టీ నేత దార్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు.

మరికొన్ని జోన్ వార్తలు 12లో

ట్రిపుల్ తలాక్ బిల్లులో కుట్ర

నెల్లూరు(బృందావనం): ట్రిపుల్ తలాక్ బిల్లును పర్సనల్ లాలో చేర్చడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ అధ్యక్షుడు సయ్యద్ కాషిఫ్ పేర్కొన్నారు. నగరంలోని మన్సూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభలో ఆమోదం పొందిన కొత్త ట్రిపుల్ తలాక్ బిల్లును పర్సనల్ చట్టంలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. మైనార్టీల ప్రతినిధులు, మహిళలు, వివిధ పార్టీలతో చర్చలు జరుపకొండా నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి హుస్సేన్ , ఖలీల్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పండ్ల పంపిణీ

నెల్లూరు(దర్గామిట్ట): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని న్యూ ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలోని మూలాపేటలోని లిటిల్ హార్ట్స్ అనాథాశ్రమంలోని పిల్లలకు సోమవారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐక్యవేదిక కన్వీనర్ కే సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు తిరుమల, భార్గవ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శంకరమఠంలో చండీహోమం



నెల్లూరు(బృందావనం): మూలాపేట శంకరమఠంలో పుష్యమాస పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం చండీహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయకర్తలుగా అనంతరాజు గోపికృష్ణ వ్యవహరించారు. మఠం మేనేజర్ కే నందకిషోర్, ఉషాకుమారి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్

వాకాడు: నెల్లూరులోని సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో జనవరి 3 నుంచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన జరుగుతుందని ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు సురేంద్రరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌ను తొలిసారిగా నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనకు సంబంధించి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ఇటీవల ప్రత్యేక వైబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారన్నారు. ప్రదర్శనలో ఒక్కో జిల్లా నుంచి 18 చొప్పున మొత్తం 234 నమూనాలను ఉంచుతారన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న సురేంద్రరెడ్డి

ఈఈ బాధ్యతల స్వీకరణ

రాపూరు: కండలేరు జలాశయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కె.కృష్ణకుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గాలేరు నగిరి సుజల స్రవంతి పథకంలో పనిచేస్తు ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో బాధ్యతల స్వీకరణ అనంతరం కండలేరు జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వను, హెడ్‌రెగ్యులేటర్ ద్వారా నెల్లూరు, చిత్తూరు, చెన్నైలకు వెళ్తున్న నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సోమశిల ఈఈ సురేష్‌బాబు, డీఈ రమణ, ఏఈ తిరుమలయ్య ఉన్నారు.


కె.కృష్ణకుమార్

కెమెరామెన్‌పై దాడి.. పోలీసులకు ఫిర్యాదు

నెల్లూరు(క్రైమ్): విధి నిర్వహణలో ఉన్న కెమెరామెన్‌పై కొందరు దాడిచేసి గాయపరిచిన ఘటన సోమవారం రాత్రి చిల్డ్రన్స్‌పార్కులో జరిగింది. బాలాజీనగర్‌కు చెందిన ఎల్.పరమేష్ ఓ ప్రముఖ మీడియా సంస్థలో కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు. కాగా సోమవారం రాత్రి ఆయన తోటి కెమెరామెన్లతో కలిసి చిల్డ్రన్స్‌పార్కులో కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలను కవర్ చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో పరమేష్ వేడుకలను చిత్రీకరిస్తుండగా ఈవెంట్ ఎలక్ట్రీషియన్ అశోక్ పలుమార్లు అడ్డువచ్చాడు. తనకు అడ్డురావద్దని పరమేశ్ అతనికి సూచించడంతో అశోక్ గొడవకు దిగి, పరమేశ్‌పై దాడిచేసి అక్కడ నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత మరికొందరితో కలిసి వచ్చి మరోసారి దాడిచేశాడు. ఇంతలో అక్కడే ఉన్న బాలాజీనగర్ పోలీసులు నిందితుడు అశోక్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు బాధితుడు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా జరిగిన ఘటనను జర్నలిస్టు సంఘాల నాయకులు ఖండించారు.

బస్సు ఢీ వ్యక్తికి గాయాలు

నెల్లూరు(మినీబైపాస్): స్కూటీలో వెళ్తున్న వ్యక్తిని బస్సు ఢీకొనడంతో అతను గాయపడిన ఘటన సోమవారం మధ్యాహ్నం జరిగింది. మూలాపేటకు చెందిన కొప్పు వెంకటేశ్వర్లు స్కూటీపై వెళ్తుండగా కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలోని సిండికేట్ బ్యాంకు వద్ద వేదాయపాళెం వైపు నుంచి అతివేగంగా వస్తున్న కోమిట్ల బస్సు ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన వెంకటేశ్వర్లును స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృత్తి బోధన.. ప్రవృత్తి రచన

- బాలసాహితీ వేత్త డాక్టర్ గంగిశెట్టి శివకుమార్

గూడూరురూరల్: ఆయన తెలుగు సాహితీ ప్రియుడు. రచనలన్నీ తెలుగులోనే అయినప్పటికీ వివిధ భాషల్లోకి తర్జుమా అయ్యి, ప్రఖ్యాతి గడించాయి. సైన్స్ ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి ఎన్నో రచనలు, పరిశోధనలు చేసి అందరి మన్నలు పొందారు. ఎక్కడ భాషా దినోత్సవం జరుగుతున్నా ఆయనకు ఆహ్వానం ఉంటుంది. ఆయనే గూడూరుకు చెందిన బాల సాహితీవేత్త డాక్టర్ గంగిశెట్టి శివకుమార్. ప్రస్తుతం నెల్లూరులో ఏర్పేడు వ్యాసాశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర విద్యాలయంలో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వృత్తి:

'చందమామ'లో రెండేళ్లపాటు (1980–82) ఉప సంపాదకులుగా పనిచేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు.

రచనా వ్యాసాంగం:

4వ తరగతి చదివేటప్పుడే ఆయన తండ్రి రామాయణం, భారతం, భాగవతం వంటి పుస్తకాలను తనతో చదివించారు. అనంతరం రాపూరు, గూడూరు గ్రంథాలయాల్లో లభించిన బాల సాహిత్యం మొత్తం చదివారు. తిరుపతిలోని గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నారు.


పరిశోధన:

తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గూడూరు నాగయ్య పర్యవేక్షణలో 'తెలుగులో బాలల కథలు' అనే అంశంపై పరిశోధన చేసి 1986లో అప్పటి గవర్నర్ కుముద్‌బెన్ జోషి చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు.

కథా రచన:

- తన 13వ ఏటనే తొలిసారిగా దైవ సహాయం అనే కథను రచించారు. కబుర్ల దేవత కథనం 1970లో బాలానందంలో అచ్చయ్యింది. గత 50 ఏళ్లుగా శివకుమార్ తన రచనలను కొనసాగిస్తూనే ఉన్నారు.
- తెలుగులో వచ్చిన, వస్తున్న అన్ని బాలల మాసపత్రిల్లో 300కు పైగా కథలు రాశారు. బేతాళ కథలు రాయడంలో ఈయనది అందెవేసిన చేయి
- ఆంగ్లంలో గోకులం, చంపక్ పత్రికల్లో కథలు రాశారు. అమెరికాలో పిల్లల కొరకు ఆంగ్లంలో 'మూన్ బీమ్' అనే కథల పుస్తకం రాశారు. దీన్ని యుఎస్‌ఏకు చెందిన ఐడ్రీమ్ పబ్లికేషన్స్ వారు చైనాలో ముద్రించి అమెరికాలో సర్క్యులేట్ చేశారు.


వైఎస్సార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దృశ్యం



అమెరికాలో సర్క్యులేట్ అవుతున్న మూన్‌బీమ్ పుస్తకం

- ఈయన రాసిన కథలను బాలల అకాడమీ, విశాలాంధ్ర, విష్ణు పబ్లికేషన్స్ వారు సంకలనాలుగా ప్రచురించారు.
- చరిత్ర మీద అనేక పరిశోధనా వ్యాసాలను రాశారు. నెల్లూరు జిల్లా చరిత్రను మండలాల వారీగా గ్రంథస్థం చేశారు. దాన్ని లాయర్ పత్రిక వారు 'ఇదీ నెల్లూరు' పేరుతో ప్రచురించి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకం అత్యంత ప్రజాదరణ పొందింది.
- చరిత్ర, ఆర్కియాలజీ, చలన చిత్రాలకు సంబంధించి 50కు పైగా వ్యాసాలు రాశారు. కోటలు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల చరిత్రను గ్రంథస్తం చేశారు.
- టీటీడీ ప్రచురించి పిల్లలకు వేసవి సెలవుల్లో బోధించే పాఠ్యాంశాలను 14 వరకు రాశారు. వాటిని శుభప్రదం అనే పుస్తకంలో ప్రచురించారు.


ఎస్పీ బాలసుబ్రమణ్యం నుంచి జ్ఞాపిక అందుకుంటున్న శివకుమార్

- శివకుమార్ కథల్ని, ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు పిల్లలకు తెలుగు వాచకాల్లో పాఠ్యాంశాలుగా ఇచ్చాయి.
- దేశంలోని అన్ని భాషల్లో ప్రముఖమైన బాలల కథలను కలకత్తా భాషా సంస్థాన్ వారు హిందీలోకి తర్జుమా చేసి శ్రేష్ట బాల కథనియా పేరుతో ప్రచురించారు. అందులో శివకుమార్ కథ యథారాజా తథాప్రజాకు చోటు దక్కింది.
- మైసూరు ఎస్‌సీఈఆర్‌టీ వారు ఈయనతో తెలుగులో నర్సరీ గేయాలు, మాటలతో ఆటలు రాయించి ప్రచురించారు.

శివకుమార్‌పై పరిశోధనలు:

గంగిశెట్టి శివకుమార్ కథల మీద నాదెండ్ల భార్గవి పరిశోధన చేసి ఎస్వీయూ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. రామలింగయ్య ప్రస్తుతం శివకుమార్ వ్యాసాలపై పరిశోధన చేస్తున్నారు.

అవార్డులు:

- 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.
- బాలల అకాడమీ ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వరావు, సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు.
- 2002లో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అవార్డును విజయనగరంలో అశోక్‌గజపతిరాజు చేతుల మీదుగా అందుకున్నారు.
- 2014లో నెల్లూరు కళాదీప్తి వారిచే బాల కథారత్న బిరుదును పొందారు.
- 2016లో విజయనగరం జిల్లా పార్వతీపురం డాక్టర్ మంచిపల్లి ట్రస్ట్ వారిచే బాల సాహితీ భూషణ్ బిరుదు అందుకున్నారు.

కథలతో వ్యక్తిత్వం ఏర్పడుతుంది

చిన్నతనం నుంచి మంచి కథల పుస్తకాలు చదవటం వల్ల పిల్లల్లో మంచి వ్యక్తిత్వం ఏర్పడుతుంది. నా రచనల్లో మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు, అశాస్త్రీయంగా ఉండే అంశాలు ఉండవు. చిన్నారులు మంచి గుణగణాలు, నైతిక విలువలు ఏర్పడాలనే ఉద్దేశంతో 50 ఏళ్లుగా బాలసాహిత్యాన్ని అందిస్తున్నాను.

– డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, బాలసాహితీ వేత్త



వానరానికి అంత్యక్రియలు

సీతారామపురం: సీతారామపురం మండలం సంజీవరెడ్డినగర్‌లో ఓ వానరం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా నూతన సంవత్సరం రోజున వానరం చనిపోవడంతో గ్రామానికి అరిష్టం కలుగుతుందని భావించిన గ్రామస్తులందరూ ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో భాగంగా వానరం మృతదేహానికి స్నానం చేయించి, అన్ని లాంఛనాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ సమీపంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు మహిళలు వానరం మృతిపై కన్నీరు మున్నీరయ్యారు.



వానరాన్ని ఊరేగింపుగా అంత్యక్రియలకు తీసుకెళ్తున్న గ్రామస్తులు, మృతదేహానికి బొట్లు పెట్టిన దృశ్యం

ప్రైవేట్ రాజ్యం

2011 నుంచి 2015 వరకు మార్క్‌ఫెడ్ విక్రయాలు	75 వేల టన్నులు
2015లో విక్రయాలు సుమారుగా	40 వేల టన్నులకు పైగా
2016లో విక్రయాలు	18 వేల టన్నులు
2017లో విక్రయాలు	12 వేల టన్నులు (ఇప్పటి వరకు)


పొలంలో మందు చల్లుతున్న రైతు (ఫైల్)

- మార్క్‌ఫెడ్‌ను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- ఏటా తగ్గుతున్న విక్రయాలు
- సన్న యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

నెల్లూరు(సెంట్రల్): టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. ఈకోవలోకే మార్క్‌ఫెడ్ సంస్థ వస్తుంది. జిల్లా మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు విక్రయించాల్సిన వివిధ రకాల ఫెర్టిలైజర్స్ (ఎరువులు, డీఏపీ, యూరియా, కాంప్లెక్స్) ప్రతి ఏటా తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. ప్రైవేట్ సంస్థలు ముందు మార్క్‌ఫెడ్‌కు సరఫరా చేసిన తర్వాత ఇతర సంస్థలకు విక్రయించాల్సి ఉంది. అయితే సదరు సంస్థలు తమ వ్యాపారం చేసుకుంటూ మార్క్‌ఫెడ్‌కు అరకొరగా సరఫరా చేస్తున్నాయనే విమర్శలున్నాయి. మొదట మార్క్‌ఫెడ్‌కు కావాల్సిన సరకును సరఫరా చేయాలని ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే ఎందుకు సరఫరా చేయరని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ అండ చూసుకుని తగినంత సరకును సరఫరా చేయడందనే తెలుస్తోంది.

సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం

రైతులకు అవసరమైన వాటిని తమ ద్వారా విక్రయించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేట్ సంస్థల నుంచి సరఫరా అనుకున్నంతగా రాకపోయినా రైతులకు ఇబ్బందులు లేకుండా స్టాకు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నా. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకురావాలి.
- బి. చంద్రనాయక్, జేడీ వ్యవసాయశాఖ

సన్న యూరియా కొరత

జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ సీజన్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు కావాల్సిన సన్న యూరియా కొరత వెంటాడుతోంది. చాలా వరకు లావు యూరియా ఉండటంతో రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. సరఫరా చేయాల్సిన ప్రైవేట్ సంస్థలు కూడా గతంలో మిగిలిపోయిన లావు యూరియాను విక్రయించేందుకు చేసుకునేందుకు సన్న యూరియా తయారీని తగ్గించినట్లు సమాచారం. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల విక్రయించే వాటిలో కూడా గతంలో ఉన్న స్టాకు మిగిలిపోవడంతో వాటినే రైతులు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరముంది.

రాబోయేది జగనన్న కాలమే

■ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్: రాబోయే కాలం జగనన్నదేనని, ఆయన సీఎం అయ్యాక అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని వైఎస్సార్ సీపీ తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గంధవళ్లీ సిద్ధయ్య, కొండయ్యలతో పాటు శైలేష్ ట్రేడర్స్ యజమాని కామిరెడ్డి అమరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా నమూనాతో కూడిన భారీ కేకును ఏర్పాటుచేశారు. నాయుడుపేట, చుట్టుపక్కల మండలాలకు చెందిన అనేకమంది భవన కార్మికుల సమక్షంలో ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల కన్వీనర్లు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మారాబత్తిన సుధాకర్, నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, నాయకులు పాదర్తి హరిరెడ్డి తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కిలివేటి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో దొంతల రాజశేఖర్‌రెడ్డి, ముప్పాళ్ల జనార్దన్‌రెడ్డి, నాగభూషణం, ఆబోతుల బాబు, యూత్ నాయకులు జి.భరత్ పాల్గొన్నారు.

వీఎస్‌యూ ఉన్నతికి తోడ్పడాలి

■ వీసీ వీరయ్య


డైరీని ప్రదర్శిస్తున్న వీసీ వీరయ్య

వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) ఉన్నతికి అధ్యాపకులు తోడ్పడాలని వీఎస్‌యూ వీసీ వి.వీరయ్య అన్నారు. మండలంలోని కాకుటూరులో ఉన్న వీఎస్‌యూలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం వేడుకలు నిర్వహించారు. అనంతరం వీఎస్‌యూ డైరీని వీసీ ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో వర్సిటీ పేరు ప్రఖ్యాతులు మరింత పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీఎస్‌యూ, అనుబంధ కళాశాలల్లో ఉపాధి కోర్సులను ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి వర్సిటీకి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఎం.చంద్రయ్య, ప్రిన్సిపల్ అందె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జవహర్‌బాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సాయిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సీబీఆర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రామిరెడ్డి


వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: కావలి మండల రైతులకు సోమశిల జలాలు చేరవేసే చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సోమశిల డీఈతో మాట్లాడి 3వ నంబర్ తూము నుంచి నీటిని విడుదల చేయించారు. అలాగే సంగం బ్యారేజ్ నుంచి కావలి కాలువకు 900 క్యూసెక్కుల నీరు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కావలి చెరువుకు నీరు చేరేందుకు అవరోధాలు లేకుండా నిరంతరం ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కావలి ఆర్డీఓ ఇస్కా భక్తవత్సల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి జలదంకి వద్ద ఉన్న చెక్ డ్యాం షట్టర్లను ఎత్తించారు. కాగా తాళ్లపాలెం చెరువుకు సాగునీరు అందించినందుకు ఎమ్మెల్యేకు ఆ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పుచ్చలపల్లి సుధీర్‌రెడ్డి, కోసూరు శేఖర్‌గౌడ్, కె.రమణయ్య పాల్గొన్నారు.

ముందస్తు ఎన్నికలకు వైఎస్సార్ సీపీ సిద్ధం

▶ జెడ్పీచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి


మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ బొమ్మిరెడ్డి

వెంకటగిరి: రాష్ట్రంలో ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో ముందస్తు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ సిద్ధంగా ఉందని జెడ్పీచైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లుగా వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలతో మమేకమై నిర్వహించి పార్టీని బలోపేతం చేశామన్నారు. కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని తెలియజేశారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ప్రతి కాంట్రాక్ట్ పనిలో ఏడు శాతం, బ్రాందిషాపుల్లో కమీషన్లు తీసుకుంటున్న వ్యక్తిని టీడీపీ అధిష్టానం ఎందుకు ఉపేక్షిస్తుందో అర్థం కావడం లేదన్నారు. మరోసారి గెలిస్తే ఇళ్లు కట్టుకోవాలన్నా ఆయన కాళ్లు పట్టుకుని అనుమతి పొందాల్సిన పరిస్థితులు వస్తాయని ప్రజలకు వివరిస్తామన్నారు. పర్సంటేజీ రూపంలో ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే వెంకటగిరి ప్రజలు కళ్లుమూసుకుని ఉండరన్నారు. ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతాపం చూపిస్తారని నమ్ముతున్నానని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, సీనియర్ నాయకుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శులు చిట్టేటి హరికృష్ణ, సాయినాయుడు, తోటగిరిరెడ్డి, కౌన్సిలర్ కందాటి కల్యాణి, ధనియాలరాధ, పార్వతి, డక్కిలి కన్వీనర్ రంగినేని రాజా, వెలకంటి రమణారెడ్డి, పాకనాటి రాజామణియాదవ్ పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం - రూ.లక్ష ఆస్తి నష్టం


మంటల్ని అదుపు చేస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

కావలిరూరల్: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూరిల్లు దగ్ధమైన ఘటన సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన జోసఫ్ ఆంటోని స్వామి నివాసముంటున్న పూరిగుడిసెకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిప్పంటుకుంది. ఇరుగుపొరుగు వారు గుర్తించి అగ్నిమాపకశాఖ అధికా రులకు సమాచారమందించి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.లక్ష మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

పూండి రిజర్వాయర్‌కు చేరిన కండలేరు జలాలు


సత్యసాయి గంగకాలువలో ప్రవహిస్తున్న జలాలు

రాపూరు: కండలేరు జలాశయం నుంచి ఆదివారం విడుదల చేసిన జలాలు సత్యసాయిగంగ కాలువ ద్వారా సోమవారం పూండి రిజర్వాయర్‌కు చేరినట్లు తెలుగు గంగ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. చెన్నై నగరవాసుల దాహార్తి తీర్చేందుకు కండలేరు జలాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. సోమవారం రెడ్‌హిల్స్‌లో పూండి రిజర్వాయర్‌కు 15 క్యూసెక్కులు చేరిందని, మంగళవారం నాటికి ప్రవాహ వేగం పెరిగి 500 క్యూసెక్కులకు చేరుతుందని వివరించారు.



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

- **మరువలేని అభిమానం**



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

- **మీ వెంటే..**



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

- **సంకల్ప సారథ**



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి





అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
్లో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

రత్నమే ఆదర్శం

మెడికల్ అకాడమీ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి నారాయణ



మెడికల్ అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు(టౌన్): విద్యా సంస్థలను స్థాపించేందుకు తనను ప్రోత్సహించిన కె.వి.రత్నమే తనకు ఆదర్శమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్థానిక హరనాథపురంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం రత్నం మెడికల్ అకాడమీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కొద్దిసేపు మాట్లాడారు. విద్యార్థులు బేసిక్స్‌కు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఉన్నతస్థాయికి చేరుతారని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకూడదన్నారు. రత్నం కళాశాల్లో చదివిన ఎంతోమంది ప్రస్తుతం దేశ, విదేశాల్లో వైద్యులుగా రాణిస్తున్నారని అన్నారు. మీరు కూడా బాగా ర్యాంకులు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ, రత్నం విద్యాసంస్థల అధినేత కె.వి.రత్నంలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ నిబంధనల ఉల్లంఘన

రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో విశేషాలంకరణ



రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో విశేష అలంకరణ

నెల్లూరు(బృందావనం): దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా దేవాదాయ, ధర్మాదాయశాఖ యంత్రాంగం ఉల్లంఘించింది. నెల్లూరులోని కరెంటాఫీస్ సెంటర్ సమీపంలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాన్ని విశేషంగా అలంకరించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉన్నతాధికారులు జారీచేసిన ఉత్తర్వులను సంబంధిత అధికారులే ఉల్లంఘిస్తే ఇక ఉత్తర్వులెందుకంటూ పలువురు విమర్శించారు.

ఉభయకర్తలు అలంకరించారు

జనవరి ఒకటిన అలంకరణోత్సవాన్ని ఉభయకర్తలుగా వ్యవహరించిన మాధవయ్య కుటుంబసభ్యులు చేశారు. నూతన సంవత్సరాదికి సంబంధించి అని ఎక్కడా పేర్కొనలేదు. దేవాదాయ, ధర్మాదాయశాఖ నిబంధనలు ఉల్లంఘించలేదు.
– వేగూరు రవీంద్రరెడ్డి, ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం

వేడుకగా భువనేశ్వరి మూలస్థానేశ్వరుల వెండి నంది ఉత్సవం



వెండి నందిపై ఆశీనులైన స్వామి, అమ్మవార్లు

నెల్లూరు(బృందావనం): నెల్లూరులోని మూలాపేట భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం రాత్రి స్వామివారికి వెండి నంది ఉత్సవం వేడుకగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించారు. సర్వాలంకార శోభితులైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలిసభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నక్కల సామాజిక వర్గ ప్రజలు



కేక్‌ను కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

నెల్లూరు(పొగతోట): జిల్లా కలెక్టర్, జేసీ బంగ్లాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ బంగాళలో జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు, జాయింట్ కలెక్టర్ ఎ.మహమ్మద్ ఇంతియాజ్ కేక్‌ను కట్ చేసి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఇతర వ్యక్తులతో వారి బంగ్లాలు కిటకిటలాడాయి. ఈ క్రమంలో పట్టణంలోని నక్కల సామాజిక వర్గం వారు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించమని విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా ఏపీఆర్ఎస్ఏ, బీటీఏ డెయిరీలను, ఏపీఎన్‌జీఓ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదే విధంగా కలెక్టర్, జేసీలకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులందరు నోట్‌బుక్స్, జామెంట్రీ బాక్సులను తీసుకువచ్చారు. కాగా పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడుకు చెందిన రైతులు ఎరువులు లేకుండా సాగు చేసిన కూరగాయలను కలెక్టర్‌కు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో జేసీ–2 వి.వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వి.వెంకటసుబ్బయ్య, కలెక్టరేట్ ఏఓ మధుసుదనశర్మ, ఆర్డీఓలు హరిత, భక్తవత్సలరెడ్డి, శీనానాయక్, అరుణ్‌బాబు, బాపిరెడ్డి, టీజీపీ ప్రత్యేక కలెక్టర్ ప్రశాంతి, నూడా వైస్ చైర్మన్ ఢిల్లీరావు, వివిద శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఉద్యోగులు, ఏపీఆర్ఎస్ఏ నాయకులు రవీంద్రబాబు, ముత్యం నరిసింహులు, అల్లాంపాటి పెంచలరెడ్డి, మురళీ, ఏపీఎన్‌జీఓ నాయకులు సీహెచ్ వీఆర్సీ శేఖర్‌రావు, వై.రమణారెడ్డి, పెంచలరావు పాల్గొన్నారు.



కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ

మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలోపురపాలక శాఖ మంత్రి పి.నారా యణను ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు కలిసి, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి జన్మభూమి

జన్మభూమి, మా ఊరు కార్యక్రమాలను ఈ నెల 2 నుంచి 11 వరకు జిల్లాలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ బంగాళాలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి సమావేశాలకు నోడల్ అధికారులను నియమించామన్నారు. అలాగే ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించిన సమయంలో పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని, వాటిలో పింఛన్ల కోసం 38 వేల మంది అర్హులను గుర్తించామన్నారు. వీరిలో 36 వేల మందికి జన్మభూమి సభల్లో పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. నోడల్ అధి కారులు జన్మభూమి కమిటీలతో పని లేకుండా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే 13700 రేషన్‌కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. అదే విధంగా అర్హులకు పక్కా ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు చేపడతామన్నారు.

జెడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో సంబరాలు

నెల్లూరు(అర్బన్): జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి కేక్‌ను కట్ చేసి ఉద్యోగులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు తీసుకుని రావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సీహెచ్ సుబ్రహ్మణ్యం, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

కానుకలూ నాసిరకమే..!

చిట్టమూరు: ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుల పంపిణీలో భాగంగా చిట్టమూరు మండలంలో ఇచ్చిన సరుకుల్లో నాణ్యత లేదని లబ్ధిదారులు ఆరో పిస్తున్నారు. మండలంలో మొత్తం 12941 తెల్ల రేష న్ కార్డులు ఉన్నాయి. ఈ క్రమంలో కానుకల కింద ప్రభుత్వ గోడౌన్ నుంచి రేషన్ షాపులకు ఆరు రకా ల సరుకులు అందాయి. అయితే బెల్లం గట్టిగా ఉండడంతో దానికి ఉపయోగించలేకున్నామని లబ్ధిదా రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని మ ల్లాంలో పంపిణీ చేసిన సరుకుల్లో బెల్లం బూజుపట్టి ఉందని లబ్ధిదారులు తెలిపారు. నెయ్యి కూడా నాసిరకంగా ఉందటున్నారు. కంది పప్పు కూడా చిన్న సైజులో ఉంది. ఈ క్ర మంలో పండుగ కానుకల పంపిణీ ప్రచారార్భాటమే తప్ప, పేదలకు ఉపయోగపడడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



మల్లాంలో పంపిణీ చేసిన బూజుపట్టిన బెల్లం

విడవలూరు టీడీపీలో వర్గపోరు





పోలంరెడ్డి, పెళ్లకూరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

విడవలూరు:

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విడవలూరు మండలంలోని టీడీపీ నాయకుల్లో వర్గ భేదాలు భగ్గుమన్నాయి. మండలంలో కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి వర్గానికి చెందిన కొందరు, అలాగే పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డి వర్గానికి చెందిన మరి కొందరు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కాగా ఇప్పటి వరకు ఎమ్మెల్యే పోలంరెడ్డి వర్గీయులుగా ఉన్న కొద్దిమంది పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో నాయకులు తలలు పట్టుకున్నారు. అలాగే మండలంలోని దంపూరు, విడవలూరు, ముదివర్తి, తదితర గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తమ నాయకుల ఇళ్లకు తరలివెళ్లారు. కాగా ఇప్పటి వరకు ఎమ్మెల్యే పోలంరెడ్డి వెనుకనే ఉన్న వారిలో కొందరు పెళ్లకూరు వర్గంగా విడిపోయి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవడం మండలంలో పార్టీకి తలనొప్పిగా మారింది. ఇది వచ్చే ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరు అభిప్రాయ పడుతున్నారు.

కోడూరు బీచ్‌లో కోలాహలం



సముద్ర స్నానాలు చేస్తున్న పర్యాటకులు

తోటపల్లిగూడూరు: తోటపల్లిగూడూరు బీచ్‌లో సోమవారం జిల్లా నలువైపుల నుంచి సందర్శకులతో కోలాహలం నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా పర్యాటకులు పోటెత్తడంతో బీచ్ పరిసరాల్లో పండుగ వాతావరణం కనిపించింది. ముఖ్యంగా పిల్లలు, యువకులు ఆనందోత్సాహాల మధ్య సముద్రస్నానాలు చేశారు. ఈ క్రమంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకూ బీచ్‌కు రాకపోకలు సాగాయి.

నిరుపయోగంగా క్రషర్లు

- అధికారులకు కొరవడిన ముందుచూపు
- రూ.10 లక్షల ప్రజాధనం వృథా



వాడకం లేకపోవడంతో మూలకు చేరిన క్రషర్

మనుబోలు: అధికారులు ముందుచూపు లేకుండా వస్తువులను కొనుగోలు చేస్తుండడంతో అవి నిరుపయోగంగా మారి ప్రజాధనం నిరుపయోగమవుతోంది. ఇటీవల కాలంలో పంచాయతీల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా పంచాయతీల పరిధిలో పోగయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి డంపింగ్ యార్డుకు తరలిస్తారు. తర్వాత వానపాముల సాయంతో తడి చెత్త నుంచి కంపోస్టు ఎరువును తయారు చేస్తారు. అయితే పొడి చెత్తలో ఉండే ఇనుము, ప్లాస్టిక్ వస్తువులను వేరు చేసి వాటిని చిన్న ముక్కలుగా చేసేందుకు సుమారు రూ.10 లక్షలు వెచ్చించి క్రషర్లు కొనుగోలు చేశారు. 40 మైక్రాన్ల కన్నా ఎక్కువ మందం కలిగిన ప్లాస్టిక్, ఇనుప వస్తువులను ఈ క్రషర్ల ద్వారా ముక్కలు చేస్తారు. ఈ ముక్కలను రోడ్ల నిర్మాణంలో ఉపయోగించుకోవచ్చు. దీన్ని పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ వారు కిలో రూ.40 వంతున పంచాయతీల నుంచి కొనుగోలు చేస్తారు. ఫలితంగా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని అధికారులు తెలిపారు. ఇందు కోసం ఒక్కొక్కటి రూ.70 వేలు విలువ చేసే 14 క్రషర్లను జిల్లాలోని మనుబోలు, అల్లూరు, కావలి, అన్నగారిపాళెం, ఏఎస్‌పేట, మహిమలూరు తదితర 14 పంచాయతీలకు పంపిణీ చేశారు. అయితే ఈ క్రషర్లు పనిచేయాలంటే 3 ఫేజ్ కరెంటు తప్పనిసరి. కాగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుల్లో ఎక్కడా త్రీఫేజ్ కరెంటు లేదు. చాలా యార్డుల్లో అసలు విద్యుత్ సదుపాయమే లేదు. దీనికితోడు 40 మైక్రాన్ల కన్నా ఎక్కువ మందం కలిగిన వస్తువులను మాత్రమే ఈ క్రషర్ ముక్కలుగా చేస్తుంది. సాధారణంగా ఇళ్లలో ఉండే చెత్త 40 మైక్లాన్ల మందం కన్నా తక్కువగా వుంటుంది. కాగా ప్రస్తుతం పంచాయతీలకు అందజేసిన 14 క్రషర్లు నిరుపయోగంగా ఉన్నాయి. అయితే 40 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన వస్తువులను కూడా ముక్కలు చేయగల వేరే క్రషర్లు కొనుగోలు చేయాలన్న ఆలోచనలో పంచాయతీ అధికారులు ఉన్నట్లు సమాచారం. వీటి విషయమై డీపీఓ శ్రీహరిని వివరణ కోరగా ప్రస్తుతం చెత్తలో ఎక్కువగా వచ్చే క్యారీ బ్యాగులు, కూల్‌డ్రింక్ బాటిళ్లు 40 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉంటున్నాయన్నారు. దీనికి తోడు ప్లాస్టిక్, ఇనుప వస్తువులను స్క్రాప్ కొనుగోలు చేసే వ్యక్తులు తీసుకెళ్లి పోతుండడంతో పంచాయతీలకు ఇలాంటి వస్తువులు రావడం లేదని దీంతో క్రషర్లు నిరుపయోగంగా మారాయని తెలిపారు. త్రీఫేస్ కరెంటు లేకపోవడం కూడా ఓ కారణమేనన్నారు. ఇకపై ఇలాంటి క్రషర్లు కొనుగోలు చేయబోమని వెలడించారు. గ్రామస్తులు నిరుపయోగమైన ప్లాస్టిక్, ఇనుప వస్తువులను నేరుగా పంచాయతీకి ఇస్తే కేజీ రూ.20 లెక్కన కొనుగోలు చేస్తామన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ



నెల్లూరు(అర్బన్): దర్గామిట్టలోని అంధుల పాఠశాలకు డ్వామా అధికారులు, సిబ్బంది సోమవారం నిత్యావసర సరుకులను వితరణ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డ్వామా పీడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంధ విద్యార్థులకు పంచారు. అనంతరం 12 బస్తాల బియ్యం, పప్పులు, ఉప్పు, చింత పండు, తదితర రకాల నిత్యావసర సరకులను అందజేశారు. అనంతరం అంధులకు సేవ చేస్తున్న పాఠశాల వ్యవస్థాపకురాలు రోశమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను అంధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా అడిషనల్ పీడీ నాసర్‌రెడ్డి, ఎఫ్‌ఎం ప్రభాకర్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి



నెల్లూరు(వేదాయపాళెం): మండలంలో మంగళవారం నుంచి నిర్వహించనున్న జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ డీ వసుమతి కోరారు. నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జన్మభూమి–మాఊరు కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని కోరారు. ఎంపీపీ కలిగిరమ్మ, వైస్‌ఎంపీపీ కౌసల్యామ్మ, మండలాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

ది సినిమా
స్క్రీన్1: జూమాంజీ 12.00,3.10,10.00
హలో 6.50
స్క్రీన్2: 2 కంట్రీస్ 11.55,10.05, జూమాంజీ 7.00,
టైగర్ జిందాహై 3.20
స్క్రీన్3: హలో 12.10,03.25,10.10, టైగర్ జిందాహై 6.40
స్క్రీన్4: మిడిల్‌క్లాస్ అబ్బాయ్ 12.15,03.25,06.55,10.10
స్క్రీన్5: ఒక్కక్షణం 12.05,03.35, 06.45,10.05

ఎస్2
స్క్రీన్1: హలో 11.30,03.00,06.35,10.15
స్క్రీన్2: మిడిల్‌క్లాస్ అబ్బాయ్ 11.55,03.10,06.45,10.10
స్క్రీన్3: జూమాంజీ 12.35,03.35, టైగర్ జిందాహై06.55,10.20

సిరి
స్క్రీన్1: 2 కంట్రీస్ 11.55,03.10,06.55,10.10
స్క్రీన్2: ఎంసీఏ 12.00,03.00,07.00,10.00

నర్తకి: ప్రాజెక్ట్ జెడ్ 11.40,03.00,06.40,10.00
అర్చన : ఒక్క క్షణం 11.50,03.15,06.50,10.10
లీలామహల్: 2 కంట్రీస్ 11.45.03.15,06.45,10.10

కార్పొరేషన్ రికార్డులకు చెద

- చిన్నపాటి గదిలోనే రికార్డుల భద్రం
- ర్యాక్‌లు నిండడంతో కింద పడేస్తున్న వైనం
- పాతరికార్డులు బయటకు తీయాలంటే నరకమే

నెల్లూరు, సిటీ: నగర పాలక సంస్థకు చెందిన పాత రికార్డులు చెదలు పడుతున్నాయి. ఎంతో విలువైన సమాచారం కలిగిన రికార్డులను భద్రపరచడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా కొన్ని మాయమవగా, మరికొన్ని చెదలు పట్టి పనికిరాకుండా పోతున్నాయి.

చిన్నపాటి గదిలోనే..

ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, అకౌంట్స్, హెల్త్ విభాగాలకు చెందిన రెండు దశాబ్దాల రికార్డులు వేల సంఖ్యలో ఉన్నాయి. పాత రికార్డులను భద్రపరిచేందుకు కేవలం ఓ చిన్న గదిని కేటాయించారు. గదిలోని మూడు ర్యాకులు నిండిపోవడంతో రికార్డులను చెల్లాచెదురుగా పడవేస్తున్నారు. అధికారులు ఏదైనా రికార్డును బయటకు తీయాలని ఆదేశిస్తే , దాన్ని వెలికితీసేందుకు రికార్డు రూమ్ అధికారి నరకం చూస్తున్నాడు. కనీసం లోపలకు వెళ్లే మార్గం కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. కాగా రికార్డు రూమ్‌లోని మరికొన్ని రికార్డులు మాయమైనట్లు సమాచారం. రెవెన్యూ విభాగం నుంచి ఓ అధికారి ఓ పాత రికార్డు కోసం నాలుగు నెలలుగా అప్పుడప్పుడు సమయం కేటాయించి వెతుకుతున్నారు. ఇప్పటికీ ఆ రికార్డు కనిపించకపోవడం గమనార్హం.



రికార్డులతో నిండిన గది

కంప్యూటర్‌లో నమోదే సమస్యకు పరిష్కారం

వేల సంఖ్యలో ఉన్న రికార్డులను స్కానింగ్ పద్ధతిలో కంప్యూటర్‌లో భద్ర పరచడం ద్వారా త్వరితగతిన అవసరమైన వాటిని పొందే అవకాశం ఉంది. విభాగాల వారీగా రికార్డులను భద్రపరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవు. అలాగే రికార్డు రూమ్‌లో ఏఏ పత్రాలు ఎక్కడ ఉన్నాయనేది రిజిష్టర్‌లో కూడా నమోదు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రికార్డులను భద్రపరుచుకునేందుకు విశాలమైన గదిని ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు కోరుతున్నారు.

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

- ఎంపీ మేకపాటి చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కిలారి తిరుపతినాయుడు, గుడుగుంట వేణుగోపాల్, కోశాధికారిగా పీ సత్యం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాకర్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వాకర్స్ సేవా దృక్పథం ప్రశంసనీయమన్నారు. వాకర్స్ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. వాకర్స్ సభ్యులకు డైరీలు, లడ్డూలు అందజేశారు. అనంతరం వాకర్స్ ఎంపీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాఘవేంద్రశెట్టి, శ్రీనివాసకుమార్, బాసం శేషగిరిరావు, శేఖర్, డాక్టర్ అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డైరీలను ఆవిష్కరించి వాకర్స్‌కు అందజేస్తున్న ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

నెల్లూరు(బృందావనం): నవాబుపేటలోని తన కార్యాలయంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు, అభిమానుల సమక్షంలో న్యూఇయర్ కేక్ కట్ చేశారు. నగర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వీఆర్సీ వాకర్స్ ఆధ్వర్యంలో..

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వీఆర్సీ ఉన్నత పాఠశాల మైదానంలో వీఆర్సీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. డిస్ట్రిక్ట్ 203 డిప్యూటీ గవర్నర్ పందిళ్లపల్లి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా 2 ఉపాధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతేడాది వీఆర్సీ వాకర్స్ అసోసియేషన్ ఏడు అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకోవడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ మేయర్ ద్వారకానాథ్

రావూస్‌లో ..

నెల్లూరు (టౌన్): నగరంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సర సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రావూస్ అకడమిక్ కోఅడ్వైజర్ వై కోటేశ్వరరావు కేక్ కట్ చేశారు. విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఈఓ ఎన్ శివారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నేతాజీ సుబ్బారెడ్డి, పందిళ్లపల్లి



రావూస్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ



నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని రాయాజీవీధిలోని ప్రింటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి కేక్ కట్‌చేసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. జాతీయ అవార్డు అందుకున్న విఘ్నేశ్వర గ్రాఫిక్స్ అధినేత ఉమామహేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ నాయకులు ఎం నాగేశ్వరరావు, ఎన్ మల్లికార్జున రెడ్డి, కేశవరావు, మల్లికార్జున, వై అరుణాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిని కలిసిన రత్నం జీఎం



నెల్లూరు (టౌన్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు సోమవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భక్తవత్సలనగర్‌లో చోరీ

- రూ.1.50లక్షల సొత్తు అపహరణ

నెల్లూరు(క్రైమ్): ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన భక్తవత్సలనగర్‌లోని సంఘమిత్ర స్కూల్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. భక్తవత్సలనగర్ సంఘమిత్ర స్కూల్ సమీపంలో వెంకట సుబ్బనరసింహం కుటుంబం నివాసం ఉంటోంది. డిసెంబర్ 31న ఆయన తన కుటుంబ సభ్యుతో కలిసి తిరుమల వెళ్లాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. పడక గదిలోని బీరువాను పగులగొట్టి అందులో ఉన్న రూ.1.50లక్షలు విలువచేసే సుమారు 7సవర్ల బంగారు, 750 గ్రాముల వెండి ఆభరణాలను అపహరించుకువెళ్లారు. సోమవారం తెల్లవారుజామున నెల్లూరుకు చేరుకున్న బాధితులు ఇంటి తలుపులు తెరచి ఉండటంతో అనుమానంగా లోనికి వెళ్లిచూడగా బీరువాలోని నగలు కనిపించలేదు. దీంతో ఐదోనగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదోనగర పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించింది. ఏఎస్సై తిరుపతయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నెల్లూరు (టౌన్): దుత్తలూరు మండలం బండకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంచలనరసయ్యను డీఈఓ శామ్యూల్ సస్పెండ్ చేశారు. గత నెల 31న పెంచలనరసయ్య మద్యం సేవించి పాఠశాలకు హాజరు కాగా, విద్యార్థులు తల్లిండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి హెచ్‌ఎంను నిలదీశారు. ఈ విషయంపై డీఈఓకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఈఓ విచారణ జరిపించారు. హెచ్‌ఎం మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యారని తేలడంతో సస్పెండ్ చేశారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.



Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?

A. Nicotine and Pyrethroids.

iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative

A. Fruits and flowers

iv) Name the alkaloid which is used to prevent malaria.

A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్య్రపు జెండా' గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతి శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. 'ఒరులేయని యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్' ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్మార్తశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. 'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..' అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. 'పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..' అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. 'చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..' ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు-హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. 'మానవుడే నా సంగీతం- మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. 'కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంపరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. 'గాజుం బూస యనర్ఘ రత్నముగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసార్ణవం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు - రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు - మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు - మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు - నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ - 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



కేంద్రం నిధులు.. రాష్ట్రం సోకులు

- సగటున ఒక్కో పంచాయతీకి రూ.30 లక్షలు
- కేంద్రం ఆదుకుంటే.. రాష్ట్రం దోచుకుంది.
- మండల, జిల్లా పరిషత్‌లకు అరకొరగా నిధులు కేటాయింపు

నిధుల కొరతతో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలకు కేంద్రం భారీగా నిధులు విడుదల చేసి ఆదుకుంటే..రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దోచుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నుంచి ఇప్పటికీ గ్రామ పంచాయతీలకు రూపాయి నిధులు విదిల్చిన పాపాన పోలేదు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధులు విడుదల చేస్తే.. ఆ నిధులను పంచాయతీల కరెంట్ బిల్లుల కింద సగం లాగేసుకుంది. ఇతరత్రా అవసరాల కోసం అంటూ మరికొంత నిధులను వాడేసుకుంది. పంచాయతీల్లో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నామంటూ పంచాయతీల నుంచి వాటా చెల్లింపులు చేసింది. ఇలా అనేక రకాలుగా పంచాయతీల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటూనే అభివృద్ధి పనుల ఘనతను తన ఖాతాలో వేసుకుంటుంది.



గ్రామ పంచాయతీ కార్యాలయం

జిల్లాలో మొత్తం పంచాయతీలు	:	940
మూడేళ్లలో కేటాయించిన నిధులు	:	రూ.268.85 కోట్లు
పర్ క్యాపిట్ గ్రాంట్	:	రూ.7.37కోట్లు
వృత్తి పన్ను	:	రూ.1.98 కోట్లు
సీనరేజ్ గ్రాంట్	:	రూ.6.53 కోట్లు
ప్రత్యేక గ్రాంట్లు	:	రూ.16 కోట్లు

ఉదయగిరి: కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు వెల్లువగా వచ్చాయి. గతంలో ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా కేంద్రం నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేసింది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కంటే సర్పంచే ఎంతో నయం అనే విధంగా నిధులు పంచాయతీలకు వచ్చాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు నిధులు అరకొరగా కేటాయించడంతో ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు నిధుల్లేక నామమాత్ర పాత్రకు పరిమితమయ్యారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రధినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీల నిధులపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రత్యేక నియోజకవర్గ అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో ఆ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిధులు అందుబాటులో లేవు.

కేంద్రం కొత్త జీఓతో..

కేంద్రం కొత్తగా తెచ్చిన జీఓ ప్రకారం ఆర్థిక సంఘం, ప్లాన్, నాన్ ప్లాన్, సాధారణ నిధులు నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలో చేరుతున్నాయి. ఈ నిధులు గతంలో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు కేటాయించేవారు. వారు పంచాయతీలకు నిధులు పంపిణీ చేసేవారు. కానీ బీజేపీ ప్రభుత్వం ఈ విధానికి స్వస్తి పకలడంతో నిధులు నేరుగా పంచాయతీలకు అందుబాటులోకి వచ్చాయి. మండల, జిల్లా పరిషత్‌లకు నిరాశే మిగిలింది.

75 శాతం నిధులు దారి మళ్లింపు

గ్రామ పంచాయతీలకు ఈ మూడేళ్లల్లో కేటాయించిన రూ.300 కోట్లలో దాదాపు రూ.225 కోట్లను వివిధ రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించింది. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే పంచాయతీలను బలోపేతం చేస్తానని, పంచాయతీల కరెంట్ బకాయిలను ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రూపాయి నిధులు కూడా విదలచ్లేదు. కరెంట్ బిల్లుల బకాయిలకు ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు మళ్లించుకుంది. ఇందు కోసం ప్రత్యేకంగా జీఓను అమలు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం బాధ్యత వహించి చేపట్టాల్సిన అంగన్‌వాడీలకు మౌలిక వసతుల కల్పన బాధ్యతను పంచాయతీలకు అప్పగించింది. ఇలా ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేయడంతో గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పన చేపట్టలేక సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారు.

పంచాయతీలకు నేరుగా నిధులు

జిల్లాలో 940 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ మూడేళ్లలో ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు రూ.300 కోట్లు విడుదల చేసింది. సగటున ఒక్కొక్క పంచాయతీకి రూ.32 లక్షలు వచ్చాయి. వీటితో గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా పర్ క్యాపిటిల్, వృత్తి పన్ను, సీనరేజ్ పన్నులతో ప్రత్యేక నిధులు కూడా కేటాయించింది. ఒకప్పుడు నిధులు లేక నీరసించిన పంచాయతీలు ఇప్పుడు హుషారుగా ఉన్నాయి. మండల, జిల్లా పరిషత్‌లకు నిధులు కేంద్రం పూర్తిగా తగ్గించింది. గతంతో ఎక్కువ నిధులు అందుబాటులో ఉండటడంతో ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు తమ నిధులతో నేరుగా అభివృద్ధి పనులు చేసుకునేవారు. కానీ నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో అధికార పార్టీ చెందిన వారు అయితే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పనులు చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు అయితే అ అవకాశం కూడా లేదు.

విఠలేశ్వరస్వామి ఆలయంలో మండల పూజలు



విఠలేశ్వరస్వామి ఆలయం వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు




అలంకరణలో పాండురంగ విఠలేశ్వరస్వామి

సీతారామపురం: మండలంలోని పండ్రంగి సమీపంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మండల విశేష పూజలు నిర్వహించారు. విఠలేశ్వరస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ, జీర్ణోద్ధరణ ఉత్సవాలు జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయంలో వేద పండితులు హోమాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

జాతీయ స్థాయి అండర్-16 టెన్నిస్ పోటీలు ప్రారంభం

కావలి: కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలకు చెందిన విట్స్, వెక్ ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో సోమవారం జాతీయస్థాయి అండర్-16 టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో డీఆర్ స్మారక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. 14 రాష్ట్రాలకు చెందిన 128 మంది బాలురు, బాలిక క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు జరిగే పోటీల్లో టెన్నిస్ క్రీడాకారులకు పాయింట్లు లభ్యమవుతాయి. ర్యాంకింగ్ కోసం అవసరమైన పాయింట్లు కావాలంటే ఇండియా టెన్నిస్ అసోసియేషన్ (ఐటీఏ-ఐటా) గుర్తించిన దేశంలోని టోర్నమెంట్‌ల్లో విధిగా ఆడాలి. దేశ వ్యాప్తంగా ఐటా గుర్తింపు కేవలం ఆరు టోర్నమెంట్లకే ఇచ్చింది. అందులో కావలి విశ్వోదయ ఇంజినీరింగ్ విద్యా సంస్థలు నిర్వహించే టోర్నమెంట్ కూడా ఒకటి కావడం గమనార్హం. ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నమెంట్‌ను 2006 నుంచి నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా జరిగిన క్వాలిఫై మ్యాచ్‌ల్లో విజేతలైన వారికి కూడా పాయింట్లు కేటాయించారు. తొలిరోజు జరిగిన 49 మ్యాచ్‌ల్లో బాలురు 32 మంది, బాలికలు 32 మంది విజేతలుగా జయకేతనం ఎగరేశారు.



టెన్నిస్ పోటీలు జరుగుతున్న దృశ్యాలు

బాలికల విభాగంలో విజేతలు

పావని పతక్ (తెలంగాణ) శ్రీచంద్ర (తమిళనాడు)పై 6-3, 6-0 స్కోర్‌తో విజయం సాధించారు. కుందన (తెలంగాణ) కుహిబ్‌నాథ్ (కర్ణాటక)పై 6-2, 6-0 స్కోర్‌తో గెలుపొందారు. హరిణి అభినయ (తమిళనాడు) మలిష్క(తెలంగాణ)పై 6-0, 6-0 స్కోర్‌తో గెలుపొందారు. సాయిదివ్వ(తమిళనాడు) కుషీరావు(తెలంగాణ)పై 6-2, 7-5 స్రోతో గెలుపొందారు. రేష్మ (కర్నాటక) అనీషసాయి (ఆంధ్రప్రదేశ్)పై 6-2, 6-2 స్కోర్‌తో విజయం సాధించారు. జాహ్నవి(తెలంగాణ) సౌమ్యజైన్(తెలంగాణ)పై 6-2, 6-1 స్కోర్‌తో గెలుపొందారు. అతిథి (తమిళనాడు) భూమిఖర్ (పశ్చిమ బెంగాల్)పై 6-2, 6-1 స్కోర్‌తో గెలుపొందారు. కుషి సంతోష్(కర్ణాటక) ఇనికారెడ్డి (తెలంగాణ)పై 6-0, 6-2 స్కోర్‌తో గెలుపొందారు. అభయ (తెలంగాణ) వేదరాజు (తెలంగాణ)పై 6-3, 6-1 స్కోర్‌తో విజయం సాధించారు. అపూర్వ(తెలంగాణ) చరిత (తెలంగాణ)పై 6-1, 2-6, 6-1 స్కోర్‌తో గెలుపొందారు. అమూల్య(తెలంగాణ) సుకృత్ చాందిని(తమిళనాడు)పై 6-3, 6-4 స్కోర్‌తో గెలిచారు. రిధి(తెలంగాణ) వైష్ణవి(తమిళనాడు)పై 6-2,6-1 స్కోర్‌తో గెలుపొందారు.

బాలుర విభాగంలో విజేతలు

అర్జున్ (తమిళనాడు) అనంతమణి (ఆంధ్రప్రదేశ్)పై 6-2,5-7,6-1 స్కోర్‌తో విజయం సాధించారు. తారకేష్(తమిళనాడు) కుహల్ (న్యూఢిల్లీ)పై 6-3, 6-1 స్కోర్‌తో గెలుపొందారు. రూపేష్‌కుమార్ (కర్ణాటక) సిద్ధార్థ శ్రీనివాస్(తెలంగాణ)పై 6-4,6-1 స్కోర్‌తో గెలుపొందారు. శశిధర్(తెలంగాణ) కళ్యాణ్ (తమిళనాడు)పై 6-2, 6-0 స్కోర్‌తో గెలిచారు. అమన్‌దహియా (హర్యానా) రుద్ర (గుజరాత్)పై 6-2,6-2 స్కోర్‌తో గెలుపొందారు, యశ్వర్ధన్‌సింగ్ (న్యూఢిల్లీ) కార్తీక్ (తమిళనాడు)పై 7-5, 7-6, (7-1) స్కోర్‌తో గెలిచారు. నిత్‌లాన్(కర్ణాటక) రోషన్‌కుమార్ (ఆంధ్రప్రదేశ్)పై 6-4,7-5 స్కోర్‌తో గెలుపొందారు. విశాల్ శేర్వాణ్ (కర్నాటక) ఆదిత్య (ఆంధ్రప్రదేశ్)పై 6-3, 6-3 స్కోర్‌తో గెలుపొందారు. హితేష్ (తమిళనాడు) వరుణ్ (తమిళనాడు)పై 6-0, 6-2 స్కోర్‌తో విజయం సాధించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, టోర్నమెంట్ నిర్వాహకులు దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల విద్యాధరకుమార్‌రెడ్డి, లిఖిత్‌రెడ్డి, విశ్రాంత జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ సి.లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.





కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి